GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 26-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## సిపిఎం రాష్ట్ర నేత సామినేని రామారావుని హత్య చేసిన

# నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి



**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బృందం**

**సామినేని రామారావు సతీమణి సామినేని స్వరాజ్యం**

**సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

చింతకాని మండల పరిధిలోనే పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావుని హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర బృందం సోమవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి కార్యాలయంలో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జగ్గుల జాన్ వెస్లీ ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం, జిల్లా నాయకత్వం, సామినేని రామారావు సతీమణి సామినేని స్వరాజ్యం ఈ వినతి పత్రం అందజేశారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను అరికట్టాలి

**-జిల్లా కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, ఇంటర్ విద్యాశాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలి**

**- బీసీవై పార్టీ తెలంగాణ నేత డా.చిలకల శ్రీనివాస్ యాదవ్**




చౌటుప్పల్, మే 25,క్రైమ్ మిర్రర్ : ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని బీసీవై పార్టీ తెలంగాణ నేత డాక్టర్ చిలకల శ్రీనివాస యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేడు పేద,మధ్యతరగతి కుటుంబాలు పిల్లల చదువుల కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్య అనేది సామాన్య ప్రజలకు భారంగా మారకూడదని పేర్కొన్నారు.

కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అధిక భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు నియంత్రణ నిబంధనలు, విద్యాశాఖ మార్గదర్శకాలు అమలు కాకపోవడం వల్ల అనేక కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని తెలిపారు.

## ఆగస్టు 15లోపు యాతాలకుంట

# టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి**

**డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి**

**యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల**



### సిపిఎం రాష్ట్ర నేత సామినేని రామారావుని హత్య చేసిన

## నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావును పాతర్లపాడు గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కాండ్ర పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తోపాటు మరికొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి 31 అక్టోబర్ 2025 అత్యంత దారుణంగా హత్య చేశారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. సామినేని రామారావు బతికి ఉంటే పాతర్లపాడులో సిపిఎం ను ఓడించటం సాధ్యం కాదని, రాజకీయ కక్షతో ఆ గ్రామానికి చెందిన పైన పేర్కొన్న వారు కుట్రపన్నీ అత్యంత కిరాతకంగా హత్య చేశారని వివరించారు. రామారావు హత్య జరిగి నేటికీ ఏడు నెలలు అవుతుందని పేర్కొన్నారు. తన భర్తను హత్య చేసిన వారిని తాను స్వయంగా చూసి వారి పేర్లు కూడా చెప్పి చింతకాని పోలీస్ స్టేషన్ లో సామినేని రామారావు భార్య స్వరాజ్యం పిటిషన్ ఇచ్చారని తెలిపారు. కానీ పోలీసుల నేటి సామినేని రామారావు హత్య కేసులో నిందితులను అరెస్టు చేయలేదని పేర్కొన్నారు రామారావు నిస్వార్థ ప్రజానాయకుడని తెలిపారు. పాతర్లపాడు గ్రామానికి రెండుసార్లు ఏకగ్రీవ సర్పంచిగా పనిచేశారని, ఆయన సతీమణి స్వరాజ్యం ఒకసారి సర్పంచ్ గా పని చేశారని తెలిపారు. పేదలకు సొంత స్థలాన్ని ఇండ్ల స్థలాలకు పంచిన చరిత్ర రామారావుది అని తెలిపారు. సిపిఎం జిల్లా, రాష్ట్ర నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు. సుమారు 50 సంవత్సరాలు పాటు సిపిఎం లో, ప్రజా సంఘాలలో పని చేశారని తెలిపారు. పేదలు, రైతుల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించారు అన్నారు. గత కొంతకాలంగా పాతర్లపాడులో రామారావు ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారని, ఇది సహించలేని సంఘ విద్రోహ శక్తులు ఆయన ఉంటే మనుగడ సాగదని భావించి కుట్ర చేసి హత్య చేశారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. రామారావుని హత్య చేసిన హంతకులను, కుట్రకు పాల్పడిన వారిని అరెస్టు చేసి చట్టా రీత్యా తగిన చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టీ జ్యోతి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, మల్లు లక్ష్మి, తీగల సాగర్ సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ఉన్నారు.

### గోమాత రక్షణ కోసం 15 వేల కి.మీ పాదయాత్ర

### మంచిర్యాలకు చేరుకున్న జాదవ్ మాధవరావు



**మంచిర్యాల, మే 25 (క్రైమ్ మిర్రర్)** గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, దేశవ్యాప్తంగా గోవధను పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా కుబీర్‌కు చెందిన జాదవ్ మాధవరావు చేపట్టిన 15 వేల కిలోమీటర్ల పాదయాత్ర సోమవారం మంచిర్యాలకు చేరుకుంది. ఈ నెల 11న ప్రారంభమైన ఈ యాత్ర దేశంలోని పలు పుణ్యక్షేత్రాల వరకు కొనసాగనుంది. మంచిర్యాలకు చేరుకున్న మాధవరావుకు స్థానిక గోప్రేమికులు, హిందూ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. రామకృష్ణపూర్ కోదండరామాలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఎండల తీవ్రత కారణంగా అస్వస్థతకు గురైన ఆయన ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి నాయకులు మాట్లాడుతూ గో సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు గో సేవకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

### ఆగస్టు 15లోపు యాతాలకుంట

# టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించుకోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానన్నారు. 1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు. 2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగు తున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు. గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చున్నారు. రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అన్నారు. ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు. మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని, కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు.

యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు. భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు. గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందన్నారు. వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నా యని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను అరికట్టాలి

రాష్ట్రంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, బిల్డింగ్ ఫీజులు, బస్సు ఫీజులు, పుస్తకాల పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. సాధారణ ప్రజలు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ప్రభుత్వం వెంటనే గుర్తించాలని కోరారు. జిల్లా కలెక్టర్లు, డీఈవో, ఎంఈఓ ,ఇంటర్ విద్యాశాఖ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పనిచేయాల్సిన కొన్ని విద్యాసంస్థలు కేవలం లాభాపేక్షతో వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వం రూపొందించిన ఆర్టిఇ చట్టం ప్రకారం పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం సీట్లను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను వెంటనే అరికట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ఫీజుల నియంత్రణపై పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు నిబంధనలు అతిక్రమించి న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను ఫీజుల పేరుతో వేధించే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



-లక్ష్మిగూడ బృందావన్ కాలనీలో అక్రమ టిన్ షెడ్డు వ్యవహారంపై బాధితుల ఆవేదన
సాధారణ ప్రజలకు న్యాయం ఎక్కడ దొరుకుతుంది..?
ఇవాళ వస్తాం... రేపు చూస్తాం... అంటూ కాలయాపన

గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ గ్రామం బృందావన్ కాలనీలో అక్రమంగా ఏర్పాటు చేసిన టిన్ షెడ్డు తొలగింపు వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బాధితుడు ఇ. సుధాకర్ పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అత్తాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బాధితుడు ఇ. సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం, బృందావన్ కాలనీలోని ప్లాట్ నెం.157లో తనకు 166 చదరపు గజాల స్థలం ఉందని, ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టేందుకు వెళ్లగా అక్కడ అక్రమంగా టిన్ షెడ్డు ఏర్పాటు చేసి ఉండటాన్ని గమనించినట్లు చెప్పారు. దీంతో తన స్థలాన్ని వినియోగించుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై ఈ ఏడాది ఏప్రిల్ 8వ తేదీన అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగానికి అధికారికంగా ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు మాత్రం "ఇవాళ వస్తాం... రేపు చూస్తాం..." అంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల బాధిత కుటుంబం తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తోంది.స్థానికుల కథనం ప్రకారం, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ ప్రజలు న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఈ సమస్యను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను పరిష్కరించాలని సూచించినట్లు సమాచారం. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించకపోవడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు.ప్రజాప్రతినిధి సూచించినా స్పందించని అధికారులు చివరకు ఎవరి ఆదేశాలు పాటిస్తారు..?", "సాధారణ ప్రజలకు న్యాయం ఎక్కడ దొరుకుతుంది..?" అంటూ ఆయన ప్రశ్నించారు . ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ టిన్ షెడ్డు తొలగించి న్యాయం చేయాలని ఆయన కోరారు...

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చండూరు, క్రైమ్ మిర్రర్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో.. చండూర్ మండలం చామలపల్లి గ్రామానికి చెందిన గొల్లూరు రాకేష్ కు 15,000 లు .. నేర్లకశీటి అరవింద్ 30,000 లు నేర్లకంటి శివగారికి 29,500 లు..జిల్లా గణేష్ కి 30,000 లు ,మేక అనంత రెడ్డి 15,000 లు..గంట యాదయ్య కి 60,000 లు.. కాటం మల్లయ్య కి 60,000 ల రూపాయల చెక్ లను లబ్ధిదారులకు చామలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు రాచమల్ల మణిపాల్ రెడ్డి .. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టకోల రామేశ్వరరావు ..మాజీ ఎంపీటీసీ నేర్లకంటి రవికుమార్,కాటశీ రవి గౌడ్ గారు,గ్రామ ప్రధాన కార్యదర్శి గుండెల ప్రతాప్,సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లూరి వెంకటేశం,యల్లంద విష్ణు వర్ధన్ రెడ్డి,మేక శ్రీనివాస్ రెడ్డి, నేర్లకంటి రవి,కాటం యాదయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు పాల్గొన్నారు..

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

బక్రీద్ సందర్భంగా గోవుల కుర్బానీ వద్దు..
హిందువుల మనోభావాలను గౌరవిద్దాం
మునుగోడు నియోజకవర్గ మైనార్టీ సంఘం కోఆర్డినేటర్ అబ్దుల్ రజాక్



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని, మునుగోడు నియోజకవర్గ మైనార్టీ సంఘం కోఆర్డినేటర్ అబ్దుల్ రజాక్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. భారతదేశంలో గోవును కోట్లాది మంది హిందువులు పవిత్రంగా భావిస్తారు. మత సామరస్యాన్ని కాపాడేందుకు, హిందువుల మనోభావాలను గౌరవిస్తూ, బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను కుర్బానీ ఇవ్వకూడదని, ముస్లిం మత పెద్దలు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటే, అన్ని మతాల ప్రజలు ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకోవాలన్నారు. ఈ మేరకు ముస్లిం పెద్దలు ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయమని, వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలని అబ్దుల్ రజాక్ అన్నారు.గో సంరక్షణ కేవలం ఒక మతానికి సంబంధించిన అంశం కాదని, భారతీయ సంస్కృతి, వ్యవసాయ రంగానికి గోవు వెన్నెముక అని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే గోవును జాతీయ జంతువుగా ప్రకటించి చట్టపరమైన రక్షణ కల్పించాలని కేంద్రాన్ని కోరారు.

## తిరుమలపూర్ జీపీలో 'మహిళా వారోత్సవాలు'

జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్) గొల్లపల్లి మండలం



తిరుమలాపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో 'మహిళా వారోత్సవాల' (ఉమెన్స్ వీక్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు, గర్భిణీలకు హిమోగ్లోబిన్ (ఎచ్) పరీక్షలు చేశారు.ఐసీడీఎస్ సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ..

గర్భిణీలు, బాలింతలు, బాలికలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలని, ఇళ్లలో 'న్యూట్రీ గార్డెన్స్' పెంచుకోవాలని సూచించారు. మొలకెత్తిన గింజలు, ఆకుకూరలు, పండ్లు నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు.ఈ ?కార్యక్రమంలో సర్పంచ్ కాషా అంజలి. ఏఎన్ఎం లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు లాల్ బి, హరిత, తిరుమల, రమాదేవి, రాజేశ్వరి, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పింఛనుదారులు జీవన ప్రమాణ ధ్రువీకరణ ప్రక్రియలో పాల్గొనండి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) పింఛనుదారులు ఈనెల 29 నుండి వచ్చే నెల ఒకటి వరకు వార్డు కార్యాలయంలో నిర్వహించే జీవన ప్రమాణ ధ్రువీకరణ కార్యక్రమంలో పాల్గొని ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మున్సిపల్ అధికారులు తెలిపారు. బడంగ్పేట్ సర్కిల్ 16 పరిధిలోని పూర్వపు బడంగ్పేట్ మున్సిపాలిటీ అల్మాస్గూడ కు చెందినవారు అల్మాస్గూడ వార్డు కార్యాలయం, నాదర్గుల్ మరియు కురుమలగూడ కు చెందిన వారు నాదర్గుల్ వార్డు కార్యాలయంలో, గుర్రంగూడా కు చెందినవారు గుర్రంగూడా వార్డు కార్యాలయం, బడంగ్పేట్ చెందినవారు ఎమ్మార్వో కార్యాలయ సమీపంలోని కమ్యూనిటీ హాల్, బాలాపూర్ కు చెందినవారు బాలాపూర్ వార్డు కార్యాలయం, మల్లాపూర్ మరియు వెంకటాపూర్ కు చెందినవారు మల్లాపూర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జీవన ప్రమాణ ధ్రువీకరణ కార్యక్రమానికి ఆధార్ కార్డుతో పాటు ఇతర సంబంధిత పత్రాలతో హాజరుకావాలని తెలిపారు.

చండూరు, క్రైమ్ మిర్రర్ : సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నందు 3,85,500/- రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మరియు కౌన్సిలర్లు అందరు కలిసి 13 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కృషితో అనేకమంది పేద కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నాయని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న,



బుషిపాక వాసు, కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, ఐతరాజు మల్లేష్,బోడ వెంకటేష్, నల్ల సత్యనారాయణ, ఇరిగి వెంకటేశం, పన్నాలు లింగయ్య,పందుల సత్యం, గంట యాదయ్య,మాస కృష్ణ, జూలూరు వెంకటేశం,లతీఫ్, ఏకాలపు ఆంజనేయులు, ఇరిగి శంకర్, రావిరాల రాజు, బుషిపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాల్లో 'మహిళా వారోత్సవాలు'

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)** ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా జగిత్యాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అర్బన్-2 సెక్టార్ పరిధిలోని చింతకుంట వాడ, కిలగడ్డ మసీదు చౌరస్తా అంగన్‌వాడీ కేంద్రాలలో 'మహిళా వారోత్సవాలు' (న్యూట్రిషన్ డే) నిర్వహించారు. వార్డు కౌన్సిలర్లు పద్మ రాజేందర్, ఆయూబ్ ఖాన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తల్లులు, పిల్లలు రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు. జంక్ ఫుడ్‌ను పూర్తిగా దూరం పెట్టి, ఇంట్లో వండిన పౌష్టికాహారాన్నే తినాలని అవగాహన కల్పించారు. అనంతరం తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార పదార్థాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ?కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సంతోష్, అంగన్‌వాడీ టీచర్లు ఇంద్రజ, లక్ష్మి, రాధిక, గంగాభవాని, ఆశా కార్యకర్త వనజ, గర్భిణీలు, కిశోర బాలికలు, స్థానికులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది

### జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. ప్రభాకర్ రెడ్డి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కోఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా మల్లెమడుగు పీఎం శ్రీ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించుటకు హైస్కూల్ స్థాయి విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సందేశాలను తమ చిత్రాల ద్వారా చక్కగా ప్రతిబింబించారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతు లు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. ప్రభాకర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మనం పర్యావరణాన్ని రక్షించాలి అప్పుడు పర్యావరణం మనల్ని రక్షిస్తుంది అని పేర్కొన్నారు. జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు దేవామని, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శారదతో పాటు ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డ్ కౌన్సిలర్ షాహిద్, సుజాత, శమీ, వసీం, పవిత్ర, నసీరా, సాబేరా, సునీత, సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూర్(ఎం),మే 25/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నాయిని రాజి రెడ్డి అనారోగ్యంతో మృతి చెందరు. వారి కుమార్తె ఉమారాణితో పదోవ తరగతి చదువుకున్న 2022-23 బ్యాచ్ స్నేహితులు వారికీ 11000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేసినప్పుడే నిజమైన స్నేహితులు వారికీ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభినవ్ నవీన్, క్రాంతికుమార్, శివ సాయి,గౌస్ పాషా,హరీ కృష్ణ, సాయి కుమార్,హఫజ్, చరణ్, కార్తీక్, శివమణి,మనోజ్, సాయి రామ్, మధు ప్రశాంత్, సాయి కిరణ్, రజిని,శివాని,కావ్య,లిఖిత,వైష్ణవి, మాధవి,మానస,ప్రణతి,సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలి





**-మహిళా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ...**
**-కలెక్టరేట్లో ఫుడ్ మేళా ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**
**-యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి జిల్లా,మే 25,క్రైమ్ మిర్రర్ :** మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సముదాయంలో నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా తొలి రోజు నిర్వహించిన ఫుడ్ మేళాను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం, భద్రత మరియు పోషకాహారంపై పలు సూచనలు ఆయన చేశారు. అనంతరం మహిళా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. మేళాలో తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందించేలా మహిళలు తయారు చేసిన వంటకాలను పరిశీలించి, వాటి తయారీ విధానం మరియు పోషక విలువల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. అనంతరం భువనగిరి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎనీమియా మరియు స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. ఈ పరీక్షలకు 25 మంది గర్భిణీలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహరావు, డీఆర్ఓ జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, సీడీపీవోలు వెంకటరమణ, శైలజ, స్వరాజ్యం, యామిని, మహిళా సాధికారత బృందం, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు మరియు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అన్నదాతలకు ఈ హరిగోసలు

### యరుగండ్లపల్లి కొనుగోలు కేంద్రంలో అన్నదాతల కన్నీటి రోదనలు.

### లారీల కొరత సాకుతో జాప్యం చేయడం సరికాదు.

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని యరుగండ్లపల్లి గ్రామంలోని, వడ్ల కొనుగోలు కేంద్రంలో అకాల వర్షం కారణంగా, రైతులు ఆరబోసిన వడ్లు తడిసి ముద్ద కావడంతో, అన్నదాతల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, ఈ దుస్థితికి పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని, యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారాల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నా, ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనుగోలు చేయకుండా, మిల్లుల వద్ద అన్లోడింగ్ సమస్యలు, లారీల కొరతను సాకుగా చూపుతూ జాప్యం చేయడం వల్లే, ఈ రోజు రైతన్నకు తీరని కష్టం వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశంలో వర్ష సూచన కనిపిస్తున్నా, కనీసం తార్పాలిన్ కవర్లు కూడా సరఫరా చేయని, ఈ ప్రభుత్వం వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన, పంటంతా తడవటమే కాకుండా, మొలకలు వచ్చే ప్రమాదం ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతలు హరిగోసలు పడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కల్లాల్లోనే తూకం వేసిన ధాన్యాన్ని సైతం మిల్లులకు తరలించకుండా, రోజులు గడపడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, గిట్టుబాటు ధరతో పాటు సకాలంలో కొనుగోలు ప్రక్రియ పూర్తయి, న్యాయం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా, తడిసిన ప్రతి గింజను మద్దతు ధరకే బేషరతుగా కొనుగోలు చేయాలని, అలాగే తరుగు పేరుతో రైతులను నిలువుదోపిడీ చేస్తున్న మిల్లుల దందాను, అరికట్టి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సోమవారం ప్రజావాణిలో 80 ఫిర్యాదుల స్వీకరణ

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సోమవారం ప్రజావాణి' కార్యక్రమంలో పౌరుల నుంచి మొత్తం 80 ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత విభాగాలు క్షుణ్ణంగా సమీక్షించాయి. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పారిశుధ్యం, రెవెన్యూ, విజిలెన్స్ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను పౌరులు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక ట్రాకింగ్ ఐడీ కేటాయించి రశీదులు అందజేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా చర్యలు చేపట్టిన అధికారులు పెండింగ్ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో విభాగాల సమన్వయం పెంచుతూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించేలా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల సమర్థవంతమైన పరిష్కారం, నిరంతర ఫాలోఅప్, పౌరుల సంతృప్తికి ప్రాధాన్యత ఇస్తూ సైబరాబాద్ వ్యాప్తంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. 'సోమవారం ప్రజావాణి' ప్రజా సమస్యల త్వరిత పరిష్కారానికి, పారదర్శక పాలనకు కీలక వేదికగా కొనసాగుతోంది.



క్రైమ్ మిర్రర్



## గర్భిణి స్త్రీలు సమతుల్య ఆహారం తీసుకోవాలి

**-అంగన్వాడి టీచర్ అలివేలు**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి**గర్భిణీ స్త్రీలు పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని సుభాష్ నగర్ అంగన్వాడి టీచర్ అలివేల సూచించారు. మహిళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, మహిళలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలు, గుడ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు ఆహారంగా తీసుకుంటే శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు అందుతాయని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే బలామృతం పిల్లల మానసిక శారీరక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని పిల్లల తల్లులు తప్పకుండా పిల్లలకు అదనపు ఆహారంగా బాలామృతం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిడిపిఓ భాగ్యమ్మ, సూపర్వైజర్ వనజ, వార్డ్ కౌన్సిలర్ షాహిద్, సుజాత, శమీ, వసీం, పవిత్ర, నసీరా, సాబేరా, సునీత, సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శామ్‌సంగ్‌కు భారత్‌లో 30 ఏళ్ల సేవా ప్రయాణం...



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** భారతదేశంలో కస్టమర్ సేవా రంగంలో 30 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న శామ్‌సంగ్, చిన్న సేవా కేంద్రం నుంచి దేశవ్యాప్తంగా విస్తరించిన అతిపెద్ద డిజిటల్ సేవా వ్యవస్థగా ఎదిగిందని ప్రకటించింది. 1996లో ఢిల్లీలో తొలి సర్వీస్ సెంటర్‌తో ప్రారంభమైన ఈ ప్రయాణం, చేతితో రాసే ఫిర్యాదు రిజిస్టర్లు, పేజర్ల నుంచి నేడు ఏఐ ఆధారిత డయాగ్నస్టిక్స్, కనెక్టెడ్ కేర్ సేవల వరకు విస్తరించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3,000కు పైగా సర్వీస్ టచ్‌పాయింట్లు, 12,500కు పైగా ఇంజినీర్లతో శామ్‌సంగ్ సేవలందిస్తోంది. స్మార్ట్ థింగ్స్ ఆధారిత ప్రోయాక్టివ్ కేర్ ద్వారా గృహోపకరణాల్లో లోపాలను ముందుగానే గుర్తించి వినియోగదారులకు సమాచారం అందించే సదుపాయం అందుబాటులో ఉంది. అలాగే వాట్సాప్ సహాయం, రిమోట్ డయాగ్నస్టిక్స్, ఆన్‌లైన్ బుకింగ్, 10 భారతీయ భాషల్లో వాయిస్ సపోర్ట్ వంటి సేవలతో వినియోగదారులకు మరింత చేరువైంది. దోస్త్ సర్వీస్ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా వేలాది మంది సర్వీస్ ఇంజినీర్లకు శిక్షణ అందించడంతో పాటు, ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇస్తోంది. కస్టమర్ విశ్వాసాన్ని కేంద్రంగా చేసుకుని సాంకేతికతతో కూడిన వేగవంతమైన, పారదర్శకమైన సేవలందించడం తమ లక్ష్యమని సంస్థ తెలిపింది.

# గణపవరం గ్రామ యువకుడు గణేష్ దారుణ హత్య - నిందితులను కాపాడుతున్నార !

**అన్ని ఫోరెన్సిక్, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్**
**ఆధారాలను ప్రజల ముందుంచాలి.**
**కేసును తప్పుదారి పట్టించేలా మాట్లాడిన డి.ఎస్.పిపై**
**వెంటనే చర్యలు తీసుకోవాలి.**
**గణేష్ హత్య కేసులో నిజాలు బయటకు రాకపోతే,**
**రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం..**
**గణేష్ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు**



**కోదాడ మే 25 క్రైమ్ మిర్రర్** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన బల్గూరి గణేష్ (24) అనే దళిత యువకుడు, 15 మే 2026 నాడు అమానుషంగా అతి క్రూరంగా హత్య చేయబడిన ఘటన రాష్ట్రాన్ని కుదిపేస్తోంది.గణేష్‌ను బట్టలు విప్పించి, తన బట్టలతోనే కాళ్ళు చేతులు కట్టేసి ఇష్టానుసారంగా కొట్టి చిత్రహింసలు చేసి గొంతు కోసి చంపడం సాధారణ హత్య కాదు --- ఇది ఒక క్రూరమైన, పాశవికమైన, మానవత్వాన్ని మరిచిన నేరం. కానీ ఈ కేసులో నిందితులను పట్టుకోవాల్సిన పోలీసులు, నిజాలను దాచిపెట్టి, కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానం ప్రజల్లో బలంగా వ్యక్తమవుతోంది. పోలీసులపై తీవ్రమైన ఆరోపణలు -- ఎవరి ఒత్తిడికి పని చేస్తున్నారు? ఈ కేసులో పోలీసుల వ్యవహారం పూర్తిగా అనుమానాస్పదంగా ఉంది: లి ఘటన స్థలంలో క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను సమర్థంగా వినియోగించలేదు -- ఇది సాధారణ నిర్లక్ష్యం కాదు, ఉద్దేశపూర్వక వైఫల్యం. సేకరించిన వేలిముద్రలు, ఫోరెన్సిక్ ఆధారాలు ఏమయ్యాయి? ఎందుకు బయటపెట్టడం లేదు? పోస్ట్‌మార్టం రిపోర్ట్ రాకముందే కథలు చెప్పడం -- ఇది దర్యాప్తా? లేక కప్పిపుచ్చడమా? లి ఋూా గారు ప్రెస్ మీట్‌లో చేసిన వ్యాఖ్యలు నిజాలను మాయచేసే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. ాా2 చెప్పిన అంశాల్లోని కీలక ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా మౌనం వహించడం ఎందుకు? డాగ్ స్క్వాడ్ చూపిన దారిని పక్కనపెట్టి వేరే దారిలో దర్యాప్తు మళ్లించడం వెనుక అసలు కారణం ఏమిటి?లి మొదటి రోజు నుంచే కేసును ఒకే కోణంలోకి నెట్టడం -- ఇది దర్యాప్తు కాదు, మళ్లింపు ప్రయత్నం. గణేష్ వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా ప్రేమ వ్యవహారం కోణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం అనుమానాస్పదం. మరణించిన వ్యక్తి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం -- తీవ్రంగా ఖండిస్తున్నాము. దళితుడి ప్రాణానికి విలువ లేదా? -- ాజ/ాు చట్టం ఎందుకు పెట్టడం లేదు? బాధితుడు దళిత యువకుడు అయినప్పటికీ, ఈ కేసులో ాజ/ాు (ాతీవజవత్‌ఉశీఅ శీట చా్తీశీవిఆఉఅవం) ాావ్, 1989 అమలు చేయకపోవడం దళితులపై జరుగుతున్న వ్యవస్థాత్మక అన్యాయానికి స్పష్టమైన ఉదాహరణ. దళితుడి ప్రాణం చవకా? లేదా నిందితులు ప్రభావశీలులా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం మరియు పోలీసు వ్యవస్థ సమాధానం చెప్పాలి. మా డిమాండ్లు -- వెంటనే అమలు చేయాలి ఈ కేసును వెంటనే ాజ/ాు అట్రాసిటీ చట్టం కింద నమోదు చేయాలి.స్థానిక పోలీసులపై నమ్మకం లేకపోవడంతో, కేసును సిట్ లేదా ఉన్నతస్థాయి సంస్థకు అప్పగించాలి.అన్ని ఫోరెన్సిక్, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ఆధారాలను ప్రజల ముందుంచాలి, కేసును తప్పుదారి పట్టించేలా మాట్లాడిన డి.ఎస్.పి పై వెంటనే చర్యలు తీసుకోవాలి,నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి కఠిన శిక్షలు విధించాలి,బాధిత కుటుంబానికి పూర్తి భద్రత మరియు న్యాయం జరిగే వరకు ప్రభుత్వ రక్షణ కల్పించాలి గణేష్ హత్య కేసులో నిజాలు బయటకు రాకపోతే, ఈ పోరాటం గణపవరం గ్రామానికే పరిమితం కాదు జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి వ్యాపించే భారీ ప్రజా ఉద్యమంగా మారుతుంది. దళితులపై అన్యాయం జరిగితే మౌనం ఉండబోము.న్యాయం కోసం రోడ్లపైకి దిగుతాం ప్రజాస్వామ్య పోరాటాన్ని ఉధృతం చేస్తాం అని గ్రామ ప్రజలు గళమెత్తుతున్నారు. ఈ కార్యక్రమంలో బల్గూరి మైసయ్య కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఒ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# చౌటుప్పల్ కోర్టులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**-మరణించిన న్యాయవాది**
**కుటుంబానికి భద్రత కల్పించాలి**
**-చౌటుప్పల్ బార అసోసియేషన్**
**అధ్యక్షులు తాడూరి పరమేష్**




**చౌటుప్పల్,మే 25,క్రైమ్ మిర్రర్ :** న్యాయవాది ఖజా మొయిజుద్దీన్ పై జరిగిన దాడిని హత్యను ఖండిస్తూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు ముందు తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బార సోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ మాట్లాడుతూ.. హైదరాబాదులో ప్రత్యర్థులు న్యాయవాది ఖాజా మొయిజుద్దిన్ పై జరిపిన దారుణమైన దాడి మరియు హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తక్షణమే నిందితులను అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకొని న్యాయవాది కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. న్యాయవాదిపై బెదిరింపులు, దాడుల నేపథ్యంలో పోలీసులు సరైన భద్రత అందించలేదని ఇది చాలా విచారకరమని మరణించిన న్యాయవాదుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వము తగినంత భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నమన్నారు. అలాగే న్యాయవాద రక్షణ చట్టం అమలులోకి వచ్చినప్పటికీ న్యాయవాదులపై దాడులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. న్యాయాన్ని కాపాడే న్యాయవాదులకే ప్రాణ రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి చౌటుప్పల్ బార అసోసియేషన్ ప్రగాఢమైన సానుభూతిని న్యాయవాదులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ ఉపాధ్యక్షులు పిట్టల భిక్షమయ్య, సహాయ కార్యదర్శి మక్తల నరసింహ, కల్చరల్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు ఏం.డి ఖయ్యూం పాషా, పి. కిరణ్, మాజీ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, రాపోలు వేణు, జల్లా రమేష్, జక్కర్తి శేఖర్, నాగరాజు, రవీందర్, రాఘవేంద్ర,శంకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సహృదయ అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ

**ఆత్మకూరు(ఎం),మే25/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య పెళ్లిరోజు సందర్భంగా సహృదయ అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గుండు నరసింహ గౌడ్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదిగిరిగుట్ట మండల ఉపాధ్యక్షులు మైలార్ గూడెం ఉప సర్పంచ్ బండి అశోక్, యాదగిరిగుట్ట టౌన్ ఉపాధ్యక్షులు కౌకుంట్ల బాల్ రెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే జమాల్,చింతకింది రాజు నేత,గోర్ల నరేష్ నేత,షేక్ హుస్సేన్,ఆరే సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## అంజయ్య నగర్ డివిజన్ లో ఎత్తైన ప్రాంతాలకు బూస్టర్ మోటార్లు ఏర్పాటు చేయాలి : ఆంజనేయులు సాగర్..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని ఉన్న అంజయ్య నగర్, సిద్ధికి నగర్, రాజీవ్ నగర్, పీజేఆర్ నగర్, గుల్షన్ నగర్, బస్తీలో ఎత్తైన ప్రాంతాలు కొన్ని ఉండడంతో అక్కడ నివసిస్తున్న ప్రజలకు మంచినీటి సరఫరా సరిగా అందడం లేదు. ముఖ్యంగా వేసవికాలంలో తీవ్ర ఎండల కారణంగా నీటి అవసరం పెరగడంతో ప్రజలు రోజువారీ పనులు, మిగతా కార్యక్రమాలు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానిక ప్రజలు అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ జనరల్ మేనేజర్ హరి శంకర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన జనరల్ మేనేజర్ జూన్ 20 తర్వాత బూస్టర్ మోటార్ ఏర్పాటు చేసి నీటి ప్రెజర్ పెంచే చర్యలు తీసుకుంటామని, అలాగే పాత పైప్‌లైన్లను కూడా మార్చుతామని హామీ ఇచ్చారు. దీంతో ఎత్తైన ప్రదేశాల్లో ఉన్న ప్రజలకు మంచినీటి సమస్య కొంతమేరకు పరిష్కారం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ సాగర్, సుబ్బయ్య, మురళి వెంకటేశ్, పాల్గొన్నారు.

## న్యాయవాది మొయినుద్దీన్ మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ సంతాపం

**కోదాడలో న్యాయవాదుల విధుల బహిష్కరణ.**



**కోదాడ మే 25 క్రైమ్ మిర్రర్** కోదాడ : కబ్జాకు గురవుతున్న వక్ఫ్ బోర్డు భూముల రక్షణ కోసం నిరంతరం పోరాడిన ప్రముఖ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి నిరసనగా సోమవారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ కోసం మొయినుద్దీన్ చేసిన పోరాటాలు, న్యాయపరమైన సేవలు మరువలేనివన్నారు. ఆయన మరణం న్యాయవాద రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. భూకబ్జాలకు వ్యతిరేకంగా నిలబడిన ఒక నిబద్ధత గల వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కోర్టు ప్రాంగణంలో మౌనం పాటించారు. మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సీనియర్ న్యాయవాదులు వై సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరావు, ఈదుల కృష్ణయ్య, కమిటీ సభ్యులు జాయింట్ సెక్రెటరీ జానీ పాషా, ట్రెజరర్ కెవి రావు, పెద్దబ్బాయి, ఉయ్యాల నరసయ్య, దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్,తాటి మురళి, రియాజ్, దావీదు, కోదండపాణి, నాగుల్ మిర, గోవర్ధన్, రవీందర్, శ్రవణ్ కుమార్, రేణు, చక్రం పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలంటు బిజెపి నేతల రాస్తారోకో

**ప్రోటోకాల్ పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనులపై లేదు - శ్రీరాములు అందెల**




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బాలాపూర్ డివిజన్ ఆర్సీఐ ఎక్స్ రోడ్ నుండి శ్రీశైలం హైవే వరకు బీటీ రోడ్డు విస్తరణ కోసం హెచ్.ఆర్.డి.సి.ఎల్ నిధుల ద్వారా సుమారు 32 కోట్లతో పనులను చేపడుతున్నామని హడావిడిగా గత సంవత్సరం నవంబర్ 30న శంకుస్థాపన కార్యక్రమం చేసిన రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. నేటికీ ఆ పనులు పూర్తి కాకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎయిర్ పోర్ట్ కు వెళ్ళవలసిన ప్రయాణికులు సమయానికి చేరుకోలేకపోతున్నారని, అంతేకాకుండా ఇరుకు రోడ్డుతో అనేక ప్రమాదాలు అవుతున్నాయని, ప్రజల పక్షాన బడంగ్ పెట్ సర్కిల్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నాటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో శిలాఫలకాల మంత్రిగా గుర్తింపు పొందిన స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, నేడు జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నారని ఆగ్రహించారు. రోడ్డు విస్తీర్ణ పనుల కోసం శంకుస్థాపన చేసి18 నెలలు గడుస్తున్న నేటికీ ఆ పనులు పూర్తి కాకపోవడం దురదృష్టకరమని వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేసి కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం శంకుస్థాపన చేసి మర్చిపోయిన కాంగ్రెస్ నేతలకు గుర్తు చేసేలా శిలాఫలకానికి బిజెపి నేతలు పాలాభిషేకం చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బాలాపూర్, బడంగ్ పేట్, నాదర్గుల్, మీర్పేట్, ప్రశాంతి హిల్స్, జిల్లెలగూడ డివిజన్ల అధ్యక్షులు, పదాధికారులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ మోర్చాల నాయకులు మరియు వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివోఏల సమ్మెకు మద్దతు తెలిపిన జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి

**ఆత్మకూరు(ఎం),మే25/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల మహిళ సమాఖ్య కార్యాలయం ఎదుట మహిళ సంఘాలలో గ్రామ సంఘాలకు అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వివోఏలు తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన సమ్మె 8 వరోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయం సోమవారం 8వ రోజు నిరసన దీక్షలో వివోలు కూర్చున్నారు. ఈ సమ్మెకు జిల్లా సమాఖ్య జిల్లా కార్యదర్శి మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవి మద్దతు తెలిపి దీక్ష శిభిరంలో మాట్లాడారు. వివోఏలు కోరుతున్న కనీస వేతనం 20 వేలు, ఇన్సూరెన్స్ సౌకర్యం,సెర్ప్ ఉద్యోగులు గా గుర్తించి అర్హులైన వివోఏలకు సీసీ లుగా ప్రమోషన్ కోసం,58 జీవో ను సవరించడం కోసం మా వంతుగా కృషి చేస్తామని అన్నారు. ఈ దీక్షల్లో వివోఏ జేఏసి జిల్లా అధ్యక్షురాలు మోలుగురి శిరీష,నాయకులు మర్యాల నాగభూషణం,తవిటి స్వప్న, పాశం



శ్యామల,వేముల నర్సింహ్మా,గొర్రెంకల నిర్మల, కిషన్,సుదగాని సూరమంభ,కే సుధాకర్,పోలేపాక భాగ్యమ్మ,కే శ్రీనివాస్, పి సునీతా,నోముల సరిత,యాస మహేశ్వరీ, మర్రిపల్లి ప్రమీల,ఉప్పల విజయ, కాసాని ధనమ్మ ,బూడిద సుచరిత, ఎం జయమ్మ, వేములకొండ శ్రీనివాస్, కే.మౌనిక,ఉపేంద్ర, నాగరాణి, నామల రాజు,మచ్చ సోమయ్య, కూర్చున్నారు.

# ధాన్యం కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం





**టిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి**

**తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**

**ఆత్మకూరు(ఎం),మే 25/క్రైమ్ మిర్రర్:** రైతు ఆరు గాలం రక్తాన్ని చెమటగా మార్చి ధాన్యాన్ని పండిస్తే పండించిన పంటను కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంతో రైతు కళ్ళల్లో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు . సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . అనంతరం కందడి మణిపాల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంట ఎక్కడ కల్లాలో అక్కడే నిలిగిపోతున్నాయి. ప్రభుత్వం కొనుగోలు చేసే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవరిస్తుందని రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం తనకేమి సంబంధం లేదన్నట్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నడుస్తుందని ధాన్యం కొనుగోలు విషయంలో దళారులు,రైసు మిల్లర్లు అవినీతి అధికారులు సిండికేట్ అయి ప్రభుత్వం పాలించే నాయకులు చోద్యం చూసినట్లు చూస్తున్నారని అన్నారు . పేరుకే ప్రజాపాలన రాష్ట్రంలో రాజ్యమేలేది అవినీతి పాలన,దళారుల పాలన రాజ్యమేలుతుందని అన్నారు . రైతుల సమస్యను పరిష్కరించడంలో ధాన్యం కొనుగోలు చేసే విషయంలో పూర్తిగా ఈ ప్రభుత్వం విఫలమైందని అన్నారు . ఇకనైనా ప్రభుత్వం తక్షణమే రైతు పండించిన ధాన్యాన్ని వారం 10 రోజులలో కల్లాలలో ఒక గింజ ఉండకుండా పూర్తిగా కొనుగోలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి , మంత్రుల ఇల్లు ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు ఎత్తరి గణేష్,కాడె ఉపేందర్,కానుగంటి శ్రీనివాస్, వడ్డబోయిన బిక్షపతి,యాదగిరి,చంద్రయ్య, మల్లేష్,శ్రీధర్,బాలమ్మ, నర్సమ్మ,లక్ష్మి,చంద్రమ్మ, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల గ్రామ కార్యవర్గ సమావేశం

**ఆలేరు మండలం గొలనుకొండ గ్రామ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ గ్రామ శాఖ నూతన కమిటీలు ఎన్నిక**
**విద్యా,గ్రామీణ స్థాయి నిర్మాణం, జెండా ఆవిష్కరణలకు సిద్ధంకండి**
**జులై 07న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి**
**ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆలేరు మండల ఇంచార్జి నల్ల చంద్ర స్వామి మాదిగ**
**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆలేరు మండల కో ఇంచార్జీ కందుల నర్సింగ్ రావు మాదిగ**



**ఆత్మకూరు(ఎం),మే25/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో మాతమ్మ దేవాలయ ఆవరణలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల గ్రామ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భైరపాక బెంజిమెన్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఆలేరు మండల ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆలేరు మండల కో ఇంచార్జీ కందుల నర్సింగ్ రావు మాదిగ లు హాజరై మాట్లాడుతూ 31 సంవత్సరాల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు పోరాడి సాధించుకోవడం జరిగింది. ఇప్పుడు అట్టి ఫలాలను ప్రస్తుతం సెలవుల సందర్భంగా గ్రామాలలో ఉన్న ప్రతి విద్యార్థి చదువుకొని వర్గీకరణ ఫలాలు పొందే విధంగా గ్రామాలకు తరలివెళ్లి చైతన్య పరచాలని మరియు జూలై 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామ గ్రామన మాదిగల ఆత్మగౌరవ పతాక ఎమ్మార్పీఎస్ జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గొలనుకొండ గ్రామ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ గ్రామ శాఖలు ఎన్నుకోవడం జరిగింది. గొలనుకొండ నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాండ్ర సుధాకర్ మాదిగ,ప్రధాన కార్యదర్శి భైరపాక సందీప్ మాదిగ, అధికార ప్రతినిధి గందమళ్ళ ప్రసాద్ మాదిగ,ఉపాధ్యక్షులు మారుపల్లి రజనికాంత్ మాదిగ,కార్యదర్శి భువనగిరి అయోధ్య మాదిగ,సహాయ కార్యదర్శి భైరపాక ప్రకాష్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా ఎరుకల భాస్కర్ మాదిగ, మారుపల్లి శ్రీకాంత్ మాదిగ,భైరపాక గణేష్ మాదిగ,చిట్యాల హరి మాదిగ, సలహాదారులుగా ఎరుకల అశోక్ మాదిగ,గుణ్ణం రాంచందర్ మాదిగలు ఎన్నికయ్యారు. గొలనుకొండ ఎంఎస్పీ గ్రామ శాఖ నూతన కమిటీ అధ్యక్షులు బాకీ రాములు మాదిగ,ప్రధాన కార్యదర్శి చందేపల్లి ఆనంద్ మాదిగ,ఉపాధ్యక్షులు సుంచు అలెగ్జాండర్ మాదిగ,కార్యవర్గ సభ్యులుగా ముస్త్యాల మల్లయ్య మాదిగ,కాండ్రు ప్రభాకర్ మాదిగ, చండేపల్లి అశోక్ మాదిగ, మారుపల్లి పాండు మాదిగ, మారుపల్లి ప్రవీన్ మాదిగలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఆలేరు మండల ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు ఆలేరు మండల కో ఇంచార్జీ కందుల నర్సింగ్ రావు మాదిగ,సీనియర్ ఎమ్మార్పియస్ నాయకులు భైరపాక బెంజిమెన్ మాదిగ, బాకీ రాములు మాదిగ, చందేపల్లి ఆనంద్ మాదిగ, సుంచు అలెగ్జాండర్ మాదిగ, ముస్త్యాల మల్లయ్య మాదిగ, కాండ్రు ప్రభాకర్ మాదిగ, చండేపల్లి అశోక్ మాదిగ, మారుపల్లి పాండు మాదిగ, మారుపల్లి ప్రవీన్ మాదిగ,తాండ్ర సుధాకర్ మాదిగ,భైరపాక సందీప్ మాదిగ,గందమళ్ళ ప్రసాద్ మాదిగ,మారుపల్లి రజనికాంత్ మాదిగ,భువనగిరి అయోధ్య మాదిగ,భైరపాక ప్రకాష్ మాదిగ,ఎరుకల భాస్కర్ మాదిగ, మారుపల్లి శ్రీకాంత్ మాదిగ, భైరపాక గణేష్ మాదిగ, చిట్యాల హరి మాదిగ సలహాదారులుగా ఎరుకల అశోక్ మాదిగ,గుణ్ణం రాంచందర్ మాదిగలు ఎన్నికయ్యారు.



## నిబంధనలకు అనుగుణంగా నాలా పనులు చేపట్టాలి : మాదారి రమేష్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్‌పేట్ 60వ డివిజన్‌లో జరుగుతున్న ఎస్‌ఎన్డిపి నాలా పనులను శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త, మాదారి రమేష్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ తనిఖీల్లో ఎస్.ఎన్.డి.పి డివిజనల్ ఇంజనీర్ శ్రవణ్, బడంగ్‌పేట్ సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్ సౌమ్య, టౌన్ ప్లానింగ్ విభాగం నుండి ఏసిపి కిరణ్ కుమార్, టిపిఓ దినేష్ పాల్గొని, నాలా నిర్మాణ పురోగతిని మరియు నిబంధనల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాదారి రమేష్ మాట్లాడుతూ స్థానిక ప్రజల వరద నీటి, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో సబితా ఇంద్రా రెడ్డి చొరవతో ఈ ప్రతిష్టాత్మక నాలా పనులు చేపట్టడం జరిగిందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, టౌన్ ప్లానింగ్ మరియు ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ?పనుల కాంట్రాక్ట్ సంస్థ అయిన మెగా ఇంజనీరింగ్ ప్రతినిధులను ఉద్దేశించి నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా, ఖచ్చితమైన నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు జరగాలని, ఏమాత్రం అలసత్వం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు. స్థానిక కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన ఈ ప్రాజెక్టును పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు చేశారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కాలనీ ప్రతినిధులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడలో ఘర్షణ కేసు లో-10 మంది విచారణ..

**నిందితులకు యూరిన్ టెస్టింగ్ గంజాయి పరీక్షలు నిర్వహించగా, ఎలాంటి పాజిటివ్ రిపోర్టులు రాలేదని స్పష్టం చేశారు.**
**సీఐ శివశంకర్**



**కోదాడ మే 25 క్రైమ్ మిర్రర్** కోదాడ పట్టణంలో ఇటీవల జరిగిన ఘర్షణ ఘటనకు సంబంధించి భౌతిక దాడి కేసు నమోదు చేసి 10 మంది నిందితులను విచారించినట్లు కోదాడ టౌన్ సీఐ శివశంకర్ తెలిపారు. నిందితులకు యూరిన్ టెస్టింగ్ కిట్స్ ద్వారా గంజాయి పరీక్షలు నిర్వహించగా, ఎలాంటి పాజిటివ్ రిపోర్టులు రాలేదని స్పష్టం చేశారు.

ఈ నెల 17వ తేదీన కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో జరిగిన ఘర్షణకు సంబంధించి ఈ కేసు నమోదు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. అనంతగిరి మండలానికి చెందిన కూలీలు రాతి స్థంభాలను ట్రాక్టర్ ట్రాలీలో లోడ్ చేసుకుని తొగర్రాయి నుంచి కోదాడ పట్టణానికి వచ్చారు. అనంతరం ఖమ్మం అడ్డరోడ్డు నుంచి అనంతగిరి వైపు వెళ్తున్న సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తప్పుడు మార్గంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు ట్రాక్టర్ వైపు వేగంగా వచ్చారని తెలిపారు.

దీనిపై ట్రాక్టర్‌లో ఉన్న వ్యక్తులు వారిని మందలించగా, ద్విచక్ర వాహనంపై ఉన్న నాగులమీరా, గౌస్ అనే యువకులు "మాది లోకల్... మమ్మల్ని ఎదిరిస్తారా" అంటూ ట్రాక్టర్‌లో ఉన్న వారిపై దాడికి దిగినట్లు పేర్కొన్నారు. అనంతరం మరికొంతమంది స్నేహితులను పిలిపించి ట్రాక్టర్‌లో ఉన్న ఆధాం, కోటేశ్వరరావుపై భౌతికంగా దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. ఈ ఘటనపై కోటేశ్వరరావు కుమారుడు ఉపేందర్ కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో గుంపుగా దాడి చేసిన కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కేసుకు సంబంధించి 10 మంది నిందితులను విచారించామని, వారిపై యూరిన్ టెస్టింగ్ కిట్స్ ద్వారా గంజాయి పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని చెప్పారు. పట్టణంలో యువత గంజాయి సేవించి దాడులకు పాల్పడుతున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా నార్కోటిక్ డాగ్‌లతో పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శివశంకర్ హెచ్చరించారు.

## మాదాపూర్‌లో విద్యుత్ వైర్లపై ప్రమాదకరంగా మారిన చెట్టు కొమ్మలు.....

**తొలగించిన సంబంధిత అధికారులు... హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు...**



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ వైర్లపై చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ఈ సమస్యను బిఆర్ ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి రాయల కార్తీక్ విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన టిజి ఎస్పి డిసిఎల్ సీఎండి జితీష్ పటేల్, ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ హనుమంత్ రెడ్డి, ఏడిఈ మల్లేశం ఏఈ లు, ఇతర అధికారులు సంబంధిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ వైర్ల మధ్యలో ఉన్న చెట్టు కొమ్మలను తక్షణమే తొలగించాలని అధికారులకు సీఎండి ఆదేశాలు జారీ చేశారు. అలాగే కొత్త పరికరాలను ప్రారంభించి, రాబోయే వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కరెంట్ షాక్ ప్రమాదాలు నివారించేందుకు రోడ్డుపక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గాలులు, వర్షాలు వచ్చే సమయంలో ప్రజలు విద్యుత్ వైర్ల క్రింద నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని అధికారులు హెచ్చరించారు. మాదాపూర్‌లో విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన టిజి ఎస్పి డిసిఎల్ సీఎండి జితీష్ పటేల్ కి రాయల కార్తీక్ అభినందనలు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని స్వయంగా పర్యటించి చర్యలు ప్రారంభించడంపై స్థానిక కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గం చెరువు మెట్రో స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి...



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు మెట్రో స్టేషన్ పక్కన ఆదివారం మధ్యాహ్నం ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మధ్యాహ్నం ఒంటి గంటకు ముందు ఓ వ్యక్తి అక్కడ స్పృహ తప్పి పడి ఉన్నాడని సమాచారం అందడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం అతడిని అంబులెన్స్‌లో కొండాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు తెలిపారు. ఫిట్స్, అనారోగ్యం లేదా వడదెబ్బ కారణంగా మృతి జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మృతుడు యాష్ కలర్ ఫుల్ షర్ట్, యాష్ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. నల్లటి జుట్టు, చిన్న గడ్డం ఉండగా, రెండు కళ్లూ తెరిచి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. స్థానికులను విచారించగా అతడు చెత్త కాగితాలు ఏరుకునే వ్యక్తిగా అప్పుడప్పుడు కనిపించేవాడని, 'యేసు' అని పిలుస్తుండేవారని తెలిపారు. మృతుడి గురించి ఎవరికైనా వివరాలు తెలిసి ఉంటే మాదాపూర్ పోలీస్ స్టేషన్ నంబర్ 8712663109 లేదా 8712663100, 8712567299 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ప్రయోజనకరం : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**మునుగోడులో 'కళ్యాణ లక్ష్మి' చెక్కుల పంపిణీ**

**57 మంది లబ్ధిదారులకు చెక్కులు**

**అందజేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**మునుగోడు క్రైమ్ మిర్రర్, మే 25:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు 'కళ్యాణ లక్ష్మి' చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు..మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు 57 లక్షల 6 వేల 612 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు 'కళ్యాణ లక్ష్మి' పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని అన్నారు. లబ్ధిదారులందరికీ ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ సంక్షేమానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ దోటీ నారాయణ,తహశీల్దార్ నేలపట్ల నరేష్,ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్,ఎస్సై ఇరుగు రవి కుమార్,ఎంపీఓ కేదార్నాద్,సర్పంచులు పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్,అద్దంకి రామలింగయ్య,జీడిమడ్ల నిర్మల, కదిరే లింగస్వామి,వెదిరే విజేందర్ రెడ్డి, వరికుప్పల విజయ్, జక్కల మహేష్,మాజీ ప్రజాప్రతినిధులు,మునుగోడు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు,మండల ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## -యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి జిల్లా,మే 25, క్రైమ్ మిర్రర్:** వివిధ సమస్యల పై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 85అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. సోమవారం ప్రజావాణికి అందిన దరఖాస్తులలో రెవిన్యూ శాఖ 45, జిల్లా గ్రామీణాభివృది 12, సర్వే ల్యాండ్ 17,హౌసింగ్ 3,మున్సిపాలిటీ 4, జిల్లా గ్రామీణాభివృది,పంచాయతీ , యస్ సి కార్పొరేషన్, విద్యా, శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రెండున్నర ఏళ్లుగా ఓపెన్, గ్రీన్ జోన్ విషయాన్ని

# ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకు వెళ్ళలేదు

**పోచమ్మ కుంట అభివృద్ధిని చూసి**

**ఓర్వలేకనే విమర్శలు : రామిడి రామిరెడ్డి**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్పేట్ సర్కిల్ అల్మాస్గూడ లోని గ్రీన్ జోన్ ఓపెన్ జోనులు రెసిడెన్షియల్ జోన్ మార్చాలని జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన సబిత ఇంద్రారెడ్డి పైన ఫేక్ జీవోలు తీసుకొచ్చావని అబద్ధ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకుడికి కండ్లు కనబడడం లేదా అని, ఈ జోన్లను ఎత్తివేయాలని గతంలో అసెంబ్లీ సాక్షిగా సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చిన సంగతి మర్చిపోయావా అని, అలాంటి వ్యక్తి పైన విమర్శలు చేసే స్థాయి నీకు లేదని నోరు దగ్గర పెట్టుకొని విమర్శలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బడంగ్పేట్ సర్కిల్ అల్మాస్గూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్మాస్గూడ లోని పోచమ్మ కుంట అభివృద్ధిలో భాగంగా వీధిలైట్లు ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి పైన సబ్జెక్ట్ తెలియని కాంగ్రెస్ నాయకుడు విమర్శలు చేయడం తగదన్నారు. ఆయనకు ఏస్థాయి ఉందో ప్రజలకు తెలుసని ఆరోపించారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ నాయకుడికి అభివృద్ధి కనబడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితా ఇంద్రారెడ్డి చొరవ తీసుకొని పోచమ్మ కుంట వీధిలైట్లను వేయించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే పని పూర్తి అయిన వీధిలైట్లను ప్రారంభించడం జరిగిందని, ముక్కు ముఖం తెలియని వ్యక్తులు కూడా సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయికి ఎదిగారని ఆరోపించారు. మొదటగా వాళ్ళ స్థాయి ఏందో తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. అల్మాస్గూడ బడంగ్పేట్ ప్రాంతాలలో గ్రీన్ జోన్ ఓపెన్ జోన్ ఎత్తివేయాలని గతంలో సీఎం గా ఉన్న కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి దానిపై సంతకం పెట్టించిన ఘనత సబితా ఇంద్ర రెడ్డికి దక్కిందన్నారు. ఆ సమయంలో హెచ్ఎండిఏ కమిషనర్ దగ్గర ఫైలు ఆగడంతో సమస్య కొంతవరకు ఆలస్యమైందని పేర్కొన్నారు. ఆ సమయంలోనే ఎన్నికలు రావడంతో ప్రభుత్వం మారడం జరిగిందన్నారు. ప్రభుత్వం వారి రెండున్నర సంవత్సరాల నుండి కాంగ్రెస్ నేతలు ఈ విషయం పైన ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకెళ్లలేదని ఎద్దేవ చేశారు. పనులు చేయలేని నాయకులు విమర్శలు చేయడం ఒక్కటే ఆయనకు తెలుసని పేర్కొన్నారు. గ్రీన్ జోన్ ఎత్తివేయాలని అసెంబ్లీ సాక్షిగా సబితా ఇంద్రారెడ్డి తీసుకొచ్చిన విషయాన్ని కాంగ్రెస్ నాయకుడు మర్చిపోయాడని గుర్తు చేశారు. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబులు కలిసిన సమయంలో కూడా గ్రీన్ ఓపెన్ జోన్ వెత్తేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఘనత కూడా సబితా ఇంద్రారెడ్డి కి దక్కుతుందన్నారు. ఈ విషయాలు ఏమీ తెలియని కాంగ్రెస్ నాయకుడు నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే తగ్గిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



## కె.వి.ఎన్ రెడ్డి నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించిన

**మాజీ జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..**

**ఎల్బీనగర్ మే 25 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి** ఉమ్మడి మన్సూరాబాద్ డివిజన్, హయత్ నగర్ కె వి ఎన్ రెడ్డి నగర్ కాలనీలో గత వారం రోజుల క్రితం నుండి కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజ్ పనులను మరియు శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్మించాల్సిన నూతన ఇన్నర్ భూగర్భ డ్రైనేజీ లైన్లను మాజీ జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి జలమండలి ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన డి జి యం సాయినాథ్ గౌడ్ తో కలిసి పనులను పర్యవేక్షించి నూతనంగా నిర్మించాల్సిన లైన్లను ఎస్టిమేషన్ వేశారు.ఈ సందర్భంగా నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ... భూగర్భ డ్రైనేజ్ కు సంబంధించిన నూతన లైన్లో నిర్మాణం కొరకు గత 6 నెలల క్రితం ఎస్టిమేషన్ వేసిన పనులను తొందరగా టెండర్ కు పంపించి ఇన్నర్ లైన్లను పూర్తి చేయాలని, అదేవిధంగా డివిజన్లోని నూతనంగా ఏర్పడిన ఇంకా కొన్ని కాలనీలలో త్రాగునీటి పైప్లైన్ కూడా నిర్మించాల్సి ఉందని వాటికి సంబంధించిన ఎస్సిమేషన్ కూడా రెడీగా ఉన్నాయని జలమండలి ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన అధికారులకు తెలియజేయడంతో వారు సానుకూలంగా స్పందించి తొందర్లోనే పనులను ప్రారంభిస్తామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి నాగార్జున సందీప్, జె టి ఓ రాజేందర్, కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు ప్రమోద్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బిజెపి నాయకులు నక్క రాజేష్ గౌడ్,కడారి యాదగిరి,జయతేజ మరియు తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణి పిల్లల క్రీడా శిబిరం ముగింపు





**మందమర్రి, మే 25 (క్రైమ్ మిర్రర్)** సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిబిరం సోమవారం ముగిసింది. మందమర్రిలోని సీఈఆర్ క్లబ్లో జరిగిన కార్యక్రమానికి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులను అభినందించారు.గత నెల 4న ప్రారంభమైన ఈ 25 రోజుల శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రమశిక్షణతో శిక్షణ పొందారని జీఎం తెలిపారు. చదువుతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని పేర్కొన్నారు. శిబిరంలో నేర్చుకున్న నైపుణ్యాలతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్, రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం, సోమగూడెం భరత్ కాలనీ గ్రౌండ్, బెల్లంపల్లి ఏఎంసీ-02 గ్రౌండ్లలో నిర్వహించిన శిక్షణలో మొత్తం 160 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో నిపుణులైన కోచ్లు శిక్షణ అందించారు.శిబిరం ముగిసిన సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. శిబిరాన్ని విజయవంతం చేసిన కోచ్లు, క్రీడాకారుల తల్లిదండ్రులను యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, డీజీఎం పర్సనల్ చి.అశోక్, సీనియర్ అధికారి కార్తీక్, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు, కోచ్లు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.